నేడు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ: వినాయక చవితిని పురస్కరించుకుని బీఆర్‌ఎస్‌ డివిజన్‌ నాయకుడు మందలపు సాయిబాబుచౌదరి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నారు. ఉదయం 8.30 గంటలకు సర్దార్‌ పటేల్‌ నగర్‌ కమ్యూనిటీ హాల్‌లో, 6వ ఫేజ్‌ శివాలయం వద్ద ఉదయం 9 గంటలకు, గోపాల్‌నగర్, రత్నదీప్‌ వద్ద సాయంత్రం 4 గంటలకు ఉచితంగా అందజేయనున్నారు. మట్టి వినాయకులు, వినాయక వ్రతకల్పం పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

నేటి నుంచి సంగీతం, భక్తి, దేశభక్తి గీతాల పోటీలు

కూకట్‌పల్లి: రామకృష్ణ వివేకానంద సేవా సమితి, మియాపూర్‌ ఆధ్వర్యంలో మంగళవారం, బుధవారం సాయంత్రం 7 గంటలకు సంగీతం, భక్తిగీతాలు, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కూకట్‌పల్లి, మియాపూర్‌ ప్రాంతాలలోని ఔత్సాహికులు పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు రామకృష్ణ వివేకానంద సేవా సమితి ధ్యాన మందిరం, ప్లాట్‌ 166, రాధామాధవ్‌ అపార్టుమెంట్, జంక్షన్‌ దగ్గర, ప్రగతి ఎన్‌క్లేవ్, మియాపూర్‌లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9059892008 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

బాలానగర్‌: తనిఖీల్లో భాగంగా వివిధ కేసులలో దొరికిన ద్విచక్ర వాహనాలకు మంగళవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు బాలానగర్‌ ఎక్సైజ్‌ సీఐ యాదయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు బాలానగర్‌ ఎక్సైజ్‌స్టేషన్‌ ఆవరణలో మేడ్చల్‌ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌ జిల్లా అధికారి ఆధ్వర్యంలో 6 ద్విచక్ర వాహనాలకు, మరొకటి నాలుగు చక్రాల వాహనానికి వేలం పాట జరుగుతుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.2 వేల విలువ కలిగిన డీడీతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకుని బాలానగర్‌లోని శోభన కాలనీలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్‌ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్‌ సీఐ యాదయ్య 8712658771, ఎస్‌ఐ 9492460840, 9966636967 నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మట్టి విగ్రహాలను అందజేస్తున్న పీఏసీ చైర్మన్‌ గాంధీ, కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజిద్దామని పీఏసీ చైర్మన్‌ అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలో కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావుతో కలిసి సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా పలువురు కార్పొరేటర్‌లు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్‌ గాంధీ మాట్లాడుతూ.. వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. మట్టి వినాయకులను పూజించి మన పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు మట్టి వినాయకులను మన గృహ ప్రాంగణాలలోనే నిమజ్జనం చేసుకోవాలని కోరారు.

పర్యావరణహితమే లక్ష్యంగా..

పర్యావరణహితమే లక్ష్యంగా కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ సోమవారం ఎల్లమ్మబండలోని గుడ్‌విల్‌ హోటల్‌ వద్ద మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్‌ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు వాడాలన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, మల్లేష్, షౌకత్‌ అలీ మున్నా, లింగం, రాజు గౌడ్, అర్వ రవి, సంపత్, ఎస్‌ఆర్‌పీ ఎ. నాగేశ్వర నాయక్, ఎస్‌ఎఫ్‌ఏ మల్లేష్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌ అన్నారు. సోమవారం ఓల్డ్‌ బోయిన్‌పల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెండు వందల మందికి మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాథ్, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, శ్యామ్‌ మోహన్, మహేష్, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, గణేష్, మాధవ్‌ తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండలో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న కార్పొరేటర్‌ వెంకటేష్‌ గౌడ్‌



బాగ్‌ అమీర్‌లోని వార్డు కార్యాలయం వద్ద పంపిణీ చేస్తున్న కార్పొరేటర్‌ రోజాదేవి

ఘనంగా బీపీ మండల్‌ జయంతి

ఆల్విన్‌కాలనీ: బీపీ మండల్‌ 107 జయంతి సందర్భంగా హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్‌ కుమార్‌ ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ దేశంలో ఉన్నటువంటి ఓబీసీల కోసం మండల కమిషన్‌ తెచ్చిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు, జేఆర్‌ విధాత గుజ్జ రమేష్, బీసీ నాయకుడు యంజాల పద్మయ్య, గంధం నాగేశ్వరరావు, ఆకుల సత్యనారాయణ, కర్ర వెంకటేశ్వర్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గోనె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

డ్రైనేజీని పరిశీలించిన కార్పొరేటర్‌



కేపీహెచ్‌బీకాలనీ: వసంత్‌నగర్‌కాలనీ అసోసియేషన్‌ సభ్యుల ఫిర్యాదు మేరకు డ్రైనేజీ పొంగి పొర్లుతున్న ప్రాంతాన్ని కార్పొరేటర్‌ సోమవారం పరిశీలించారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్‌ నాగేశ్వరరావు, వాటర్‌వర్క్స్‌ మేనేజర్‌ శ్రీకాంత్‌ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఇంజనీరింగ్‌ డిపార్టుమెంట్‌ వర్క్స్‌ ఇన్‌స్పెక్టర్‌ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

జలమండలి కార్యాలయంలో ఆరు ఫిర్యాదులు

చింతల్‌: జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సోమవారం ఆరు ఫిర్యాదులు అందాయి. రోడ్లపై మురుగు పారుతోందని, నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని, వారం రోజులకోసారి నీళ్లు వస్తున్నాయని ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. వాటిని పరిశీలించిన జీఎం మాధవి సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్‌ సత్యనారాయణ

కేపీహెచ్‌బీకాలనీ: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో చైర్మన్‌ కుమార్‌ స్వామి జన్మదినం సందర్భం సోమవారం ఎమ్మెల్యే తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమార స్వామి చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించటం, వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ జూపల్లి సత్యనారాయణ, బీఆర్‌ఎస్‌ నాయకులు రాజేష్‌ సాయి పాల్గొన్నారు.

తరలిన సీపీఎం నాయకులు



కూకట్‌పల్లి: అర్హులైన వారందరికీ డబల్‌ బెడ్‌ రూమ్‌ ఇళ్లు, ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని సోమవారం చలో కలెక్టరేట్‌ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో సోమవారం కూకట్‌పల్లి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

షార్ట్‌ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

మూసాపేట: భరత్‌నగర్‌ బ్రిడ్జి వద్ద జింకల వాడకు వెళ్లేదారిలో సోమవారం షార్ట్‌ సర్క్యూట్‌ వల్ల అగ్ని ప్రమాదం జరిగింది. సలీంఖాన్‌కు చెందిన పంక్చర్‌ షాపులో ఉదయం 7.30 గంటలకు కరెంట్‌ మీటర్‌ నుంచి షార్ట్‌ సర్క్యూట్‌ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఎవరూ లేకపోవడంతో అందులో ఉన్న టైర్లు, గాలి యంత్రం, ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. పక్కనే ఉన్న పాత ఆటో ట్రాలీ కూడా అసంపూర్తిగా కాలిపోయింది. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఫైరింజన్‌ సహాయంతో మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు రూ. 90 వేల ఆస్తి నష్టం జరిగిందని యజమాని తెలిపాడు.

వ్యర్థాల తొలగింపు



ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్‌ డివిజన్‌ పరిధిలోని ఆలీతలాబ్‌ చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ నార్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఆలీతలాబ్‌ చెరువు ట్రాక్‌ చుట్టూ పేరుకుపోయిన వ్యర్థాల వల్ల జ్వరాలు పెరిగి పిల్లలు అస్వస్థతకు గురవుతున్నారని తెలిపారు. దీంతో స్థానికుల ఫిర్యాదుతో వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట పటిష్ట పరిచేలా పునరుద్ధరణ, మురుగునీరు, నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్‌ ట్రాక్‌వంటి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ శానిటేషన్‌ ఎస్‌ఎఫ్‌ శ్రీకాంత్, చంటి, రమేష్, వైష్ణవి, ఎంటమాలజీ సూపర్‌వైజర్‌ నరసింహ, సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.